నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
నిజామాబాద్
కామారెడ్డి
శనివారం 15 నవంబర్ 2025 8 పేజీలు
సూర్య 19వ వసంతంలోకి

# విద్యార్థుల భవిష్యత్తును ఉన్నతంగా తీర్చిదిద్దాలి

## - ప్రభుత్వ సలహాదారు సుదర్శన్ రెడ్డి, షబ్బీర్ అలీ
## - పాలిటెక్నిక్ కళాశాలలో నూతన హాస్టల్ భవనాలకు ప్రారంభోత్సవాలు
## - పాల్గొన్న ఎమ్మెల్సీ, ఎమ్మెల్యేలు, కలెక్టర్

**సూర్య నిజామాబాద్ జిల్లా ప్రతినిధి**

విద్యార్థుల భవిష్యత్తును ఉన్నతంగా తీర్చిదిద్దేలా నాణ్యమైన విద్యను బోధించాలని రాష్ట్ర ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమ పథకాల సలహాదారు పి.సుదర్శన్ రెడ్డి, ఎస్సీ ఎస్టీ మైనారిటీ సంక్షేమ శాఖల సలహాదారు మహమ్మద్ షబ్బీర్ అలీ సూచించారు. జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో నూతనంగా నిర్మించిన హాస్టల్ భవనాలను శుక్రవారం ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్, ఎమ్మెల్యేలు డాక్టర్ భూపతి రెడ్డి, ధన్పాల్ సూర్యనారాయణ, కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డిలతో కలిసి ప్రభుత్వ సలహాదారు సుదర్శన్ రెడ్డి, షబ్బీర్ అలీ లాంఛనంగా ప్రారంభోత్సవాలు చేశారు. వసతి గృహ నిర్మాణాల కోసం పూర్వ విద్యార్థి (మిగతా 2లో)








నిజామాబాద్ సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో

# ఏసీబీ అధికారుల సోదాలు..

**సూర్య నిజామాబాద్ జిల్లా ప్రతినిధి**

నిజామాబాద్ జిల్లా కేంద్రంలో ఏసీబీ సోదాలు కలకలం రేపాయి. నిజామాబాద్ అర్బన్ సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో శుక్రవారం ఏసీబీ అధికారులు సోదాలు జరిపారు. నిజామాబాద్ అర్బన్ సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో శుక్రవారం అవినీతి నిరోధక శాఖ అధికారులు సోదాలు జరపడం తీవ్ర కలకలం రేపింది. మధ్యాహ్నం సమయంలో కార్యాలయానికి వచ్చిన ఏసీబీ అధికారులు ఆఫీసులో రికార్డులతో పాటు రిజిస్ట్రేషన్ల వివరాలపై జల్లెడ పట్టారు. అలాగే అధికారులు, సిబ్బందిని విచారించడంతో పాటు పూర్తి వివరాలను రాబడుతున్నారు. అయితే ఇటీవల కాలంలో ఈ సబ్ రిజిస్టర్ కార్యాలయంలో భారీగా అవకతవకలు జరుగుతున్నాయి అంటూ ఏ పని జరిగిన మొదలు డబ్బు ఇవ్వనిదే ఫైలు కదలని చందంగా పరిస్థితి మారిందని పెద్ద ఎత్తున స్థానికంగా విమర్శలు సైతం వెలువడ్డాయి. ఈ నేపథ్యంలో ఏసీబీ అధికారులు .. ఎవరైనా ఫిర్యాదు చేస్తే గాని దాడి చేశారా..? లేక ఆకస్మిక తనిఖీలు నిర్వహిస్తున్నారా అనే విషయంలో స్పష్టత రాలేదు. సోదాల అనంతరం పూర్తి వివరాలు మీడియాకు వెల్లడించే అవకాశం ఉన్నట్లు తెలుస్తుంది.

# భూభారతి దరఖాస్తులను త్వరగా పరిష్కరించాలి

## - సబ్ కలెక్టర్ వికాస్ మహతో

**సూర్య బోధన్**

భూభారతిలో వచ్చిన దరఖాస్తులను త్వరగా పూర్తి చేయాలని బోధన్ సబ్ కలెక్టర్ వికాస్ మహతో అన్నారు. పోతంగల్ తహశీల్దార్ కార్యాలయాన్ని శుక్రవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. భూభారతిలో వచ్చిన సాదాబైనామాలు, రెవెన్యూ సదస్సులో వచ్చిన దరఖాస్తులను, మండలంలోని పెండింగ్‌లో ఉన్న దరఖాస్తుల వివరాలను ఆయన అధికారులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం సబ్ కలెక్టర్ మాట్లాడుతూ రెవెన్యూ సదస్సుల్లో 499 దరఖాస్తులు వచ్చాయని, అందులో 130 సాదాబై నామాలు దరఖాస్తులు ఉన్నాయన్నారు. ప్రభుత్వం భూభారతి చట్టాన్ని ప్రవేశపెట్టి రెవెన్యూ సదస్సుల ద్వారా ప్రజల నుంచి వచ్చిన దరఖాస్తులను త్వరగా పూర్తి చేయాలనిఆదేశించిందన్నారు. భూభారతిలో వచ్చిన సాదాబైనామా (మిగతా 2లో)



# అభివృద్ధి గెలుస్తుంది.. సేవ గెలుస్తుంది.. సత్యం గెలుస్తుంది...



## - అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ

**సూర్య నిజామాబాద్ జిల్లా ప్రతినిధి**

బీహార్ రాష్ట్రంలో ఎన్డీయే కూటమి ఘన విజయం సాధించిన నేపథ్యంలో, భారతీయ జనతా పార్టీ నిజామాబాద్ జిల్లా అధ్యక్షులు దినేష్ కులచారి అధ్యక్షతన విజయోత్సవాలు (మిగతా 2లో)

పోలీస్ శాఖ ఆధ్వర్యంలో కిడ్స్ విత్ కాకి అనే

# వినూత్న కార్యక్రమానికి శ్రీకారం

## - జిల్లా ఎస్పీ రాజేష్ చంద్ర

**సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి**

నవంబర్ 14న బాలల దినోత్సవం సందర్భముగా కిడ్స్ విత్ కాకి కార్యక్రమానికి జిల్లా ఎస్పీ రాజేశ్ చంద్ర, శ్రీకారం చుట్టారు. ముందుగా, నిజాంసాగర్ ఎక్స్ రోడ్ వద్ద విద్యార్థుల ద్వారా కళ్లకు కట్టినట్టు అర్థమయ్యేలామద్యం సేవించి నిర్లక్ష్యంగా వాహనాలు నడపడం వల్ల ఓ కుటుంబం ఎలా సర్వస్వం కోల్పోతోందో, అలాగే చట్టబద్ధంగా ప్రయాణించే నిరపరాధులు కూడా ఎలా ప్రమాదాలలో ప్రాణాలు కోల్పోతున్నారో ఒక ప్రదర్శన రూపంలో చూపించారు. ఇదే విధంగా వివిధ నిర్లక్ష్యాలతో రోడ్డు ప్రమాదాలు ఎలా జరుగుతాయో ప్రత్యక్ష ప్రదర్శనల ద్వారా విద్యార్థులు ప్రజలకు అవగాహన కల్పించారు. తదుపరి జిల్లా కలెక్టర్, జిల్లా ఎస్పీ, కామారెడ్డి ఏఎస్పీ చేత సేఫ్ కామారెడ్డి పోస్టర్‌ను, విద్యార్థులకు (మిగతా 2లో)






# శ్రీ శారదా శిశు మందిర్ పాఠశాలలో ఘనంగా బాలల దినోత్సవం

**- విద్యార్థులను అభినందించిన ప్రధానోపాధ్యాయులు**

**సూర్య రాజంపేట**



రాజంపేట మండల కేంద్రంలోని శ్రీ శారద శిశు మందిర్ పాఠశాలలో శుక్రవారం ఘనంగా బాలల దినోత్సవం నిర్వహించారు. దినోత్సవం సందర్భంగా విద్యార్థులు పాఠశాల ఆవరణంలో పిల్లలు చేసిన నృత్యాలు పలువుడ్నికరించాయి. భారతదేశపు మొదటి ప్రధానమంత్రి చాచా నెహ్రూ చిత్రపటానికి పాఠశాల ప్రధానోపాధ్యా యులు మెత్తల పండరి నాద్. పూలమాలలు వేసిన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారతదేశంలో ప్రతి సంవత్సరం నవంబర్ 14న బాలల దినోత్సవాన్ని ఎంతో ఉత్సాహంగా జరుపుకోవడం జరుగుతుందన్నారు. ఈ రోజు భారత తొలి ప్రధాని పండిట్ జవహర్‌లాల్ నెహ్రూ జన్మదినం సందర్భంగా ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. పిల్లల పట్ల ఆయనకు ఉన్న అపారమైన ప్రేమ, ఆప్యాయతల కారణం గా, ఆయన మరణానంతరం ఆయన పుట్టిన రోజును 'బాలల దినోత్సవం'గా జరపాలని భారత ప్రభుత్వం నిర్ణయించిందనీ పేర్కొన్నారు. చాచా నెహ్రూగా ప్రసిద్ధి చెందిన నెహ్రూ పిల్లలను 'జాతి సంపద'గా భావించేవారనీ, "పిల్లలే దేశ భవిష్యత్తు" అని, వారి సరైన అభివృద్ధి కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ఆయన తరచుగా చెప్పేవారు. పిల్లల అమాయ కత్వం, స్వచ్ఛత, అపరిమితమైన శక్తిని ఆయన ఎంతగానో అభిమానించే వారన్నారు. అనం తరం. పాఠశాలలో నవంబర్ -14 బాలల దినోత్సవం సందర్భంగా " స్వయం పాలన దినోత్సవం "జరుపుకున్నారు. దీనిలో భాగంగా ప్రధానోపాధ్యాయులుగా - చరణ్ గౌడ్. ఉపాధ్యాయులుగా -ఓమేశ్వర్ గౌడ్. రణధీర్. రాజ్ కుమార్ . త్రినయ్. శ్రీకర్. సురేఖ. మిస్ బా. రసజ్ఞ. రవీన. రిషితా. లు పాల్గొన్నారు. . ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు పండరినాథ్ . ప్రభాకర్. సుస్మిత. స్వప్న. నవ్య. సమీర. రేణుక. సుమలత. సౌజన్య. మానస. పాల్గొన్నారు

# విద్యార్థులు ఇష్టపడి చదువుకోవాలి

**- జిల్లా ఇన్చార్జ్ మాత శిశు అధికారి**

**సూర్య- బిక్కనూర్**




విద్యార్థులు కష్టపడి కాకుండా ఇష్టపడి చదువుకోవాలని, జిల్లా ఇంచార్జ్ మాత శిశు సంక్షేమ హెల్త్ ప్రోగ్రాం అధికారి డాక్టర్ హేమీమా చెప్పారు. శుక్రవారం బాలల దినోత్సవం సందర్భంగా మండల స్థానిక చైతన్య విద్యానికేతన్ పాఠశాలలో నిర్వహించిన ప్రత్యేక కార్యక్రమంలో ఆమె మాట్లాడుతూ తాను చదువుకున్న పాఠశాలలో బాలల దినోత్సవానికి రావడం తనకు ఎంతో ఆనందంగా ఉందని, తన పూర్వ జ్ఞాపకాలను విద్యార్థులకు వివరించారు. ప్రతి ఒక్క విద్యార్థి పట్టుదలతో చదివి ఉన్నత స్థానంలో ఉండాలని, తమ తల్లిదండ్రుల కళలను నిజం చేయాలని ఆమె వివరించారు. అనంతరం విద్యార్థులకు ఆరోగ్యపరమైన సూచనలు, సలహాలు తెలియచేశారు. పాఠశాల కరెస్పాండెంట్ బూర్ల రేణు కుమార్ మాట్లాడుతూ తాను చిన్నప్పుడు చదువుకున్న పాఠశాలకు డాక్టర్ హేమీమా రావడం అభినందనీయమన్నారు. ప్రతి విద్యార్థి ఆమెను ఆదర్శంగా తీసుకొని మంచి చదువులు చదవాలన్నారు. అనంతరం ఆమెను శాల్వా కప్పి ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు అశోక్ యాదవ్, ఉపాధ్యాయులు, విద్యార్థిని విద్యార్థులు ఉన్నారు.

# నీటి సరఫరాలో అంతరాయం

**సూర్య బోధన్**

బోధన్ పట్టణంలోని రాకాసిపేట్‌లో ఎంఎల్‌డి వాటర్ ట్రీట్మెంట్ ప్లాంట్ ఫిల్టర్ మీడియాను మార్చుతున్నట్టు మునిసిపల్ కమిషనర్ జాదవ్‌కృష్ణ తెలిపారు. సోమవారం నుండి నెలరోజుల పాటు పట్టణంలో కొన్ని ప్రాంతాల్లోనీటి సమస్య ఉంటుందని చెప్పారు. వారంలో ఒకరోజు ఒక జోన్ పరిధిలో నీటి అంతరాయం కలుగుతుందన్నారు. పట్టణ ప్రజలు మునిసిపల్ అధికారులకు సహకరించాలని ఆయన కోరారు.

# అనారోగ్య సమస్యలతో వృద్ధుడి ఆత్మహత్య

**సూర్య- బిక్కనూర్**



అనారోగ్య సమస్యలతో బాధప డుతూ జీవితంపై విరక్తి చెంది వృద్ధుడు ఆత్మహత్య చేసుకున్న ఘటన బిక్కనూర్ మండల కేంద్ర ంలో శుక్రవారం చోటు చేసుకు ంది. ఎస్సై ఆంజనేయులు తెలిపిన వివరాలు ప్రకారం మండల కేంద్రానికి చెందిన తిరుమల రాజయ్య(75) అనే వ్యక్తి ఐదు నెలల క్రితం ప్రమాదవశాత్తు కాలు విరగడంతో వివిధ ఆస్పత్రులలో తిరిగిన నయం కాకపోవడంతో, జీవితంపై విరక్తి చెంది ఇంట్లో దూలానికి ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు. మృతుడి భార్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై చెప్పారు.

# స్వయం పాలన దినోత్సవం

**సూర్య బీబీపేట**



బీబీపేట్ మండలం లో శుక్రవారం నాడు బాలల దినోత్సవం సందర్భంగా టి ఎస్ ఎన్ ఆర్ జెడ్ పి హెచ్ ఎస్ పాఠశాలలో విద్యార్థులు ఉపాధ్యా యులు కావడం జరిగింది. జవహర్ లాల్ నెహూరు జయంతి సందర్భంగా శుక్రవారం నాడు బీబీపేట్ మండలంలో ని అన్ని గ్రామాలల పాఠశాలల్లో విద్యార్థులే ఉపాధ్యాయులు గా ఉండటం జరిగింది. ఈకార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# నేటి విద్యార్థులే రేపటి బావి భారత పౌరులు

**- మాజీ గ్రంథాలయ సంస్థ చైర్మన్ పున్న రాజేశ్వర్**

**సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి**



నేటి విద్యార్థులే రేపటి భావి భారత పౌరులు అని మాజీ గ్రంథా లయ సంస్థ చైర్మన్ పున్న రాజేశ్వర అన్నారు. కామారెడ్డి పట్టణంలోని ప్రముఖ లిటిల్ స్కాలర్ పాఠశాలలో బాలల దినోత్సవం కార్యక్రమాన్ని సందర్భంగా ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడారు. ఈ సందర్భ ంగా ఆయన మాట్లాడుతూ నేటి విద్యార్థులు రేపటి భావి భారత పౌరులని విద్యార్థి దశ నుండే దేశం సమాజం పట్ల అవగాహన కలిగి ఉండాలని ఈ సందర్భంగా ఆయన విద్యార్థులకు సూచించారు.పట్టణంలోని లిటిల్ స్కాలర్స్ పాఠశాల లో ఘనంగా బాలల దినోత్సవాన్ని నిర్వహించు కున్నారు. విద్యార్థులు పలు వేషధారణలతో కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల యాజమాన్యం ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యా యులు విద్యార్థులు పాల్గొన్నారు.

# సొసైటీ వారోత్సవాలు ప్రారంభం

**సూర్య- బిక్కనూర్**




అంతర్జాతీయ 72వ సహకార వారోత్స వాలను పురస్కరించుకొని మండలం లోని అంతంపల్లి సింగి ల్ విండో సొసైటీ కార్యాలయ ఆవరణలో శుక్రవారం సొసైటీ చైర్మన్ వలకొండ వెంకట్ రెడ్డి సహకార జెండాను ఎగరవేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 72 సంవత్సరాలుగా సహకార సొసైటీల ద్వారా రైతులకు కావాల్సిన ఎరువులు, విత్తనాలు, రుణాలు అందించడం జరుగుతుందని, సింగిల్ విండో సొసైటీ ద్వారా రైతులకు మరిన్ని ప్రయోజనాలు కలిగే విధంగా ప్రభుత్వాలు కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సొసైటీ సీఈవో శ్రీనివాస్, సొసైటీ డైరెక్టర్లు, రైతులు పాల్గొన్నారు

# సిద్ధార్థ విద్యాలయంలో బాలల దినోత్సవ పండగ

**సూర్య- బిక్కనూర్**




మండల కేంద్రంలోని సిద్ధార్థ విద్యాలయంలో శుక్రవారం జవహర్ లాల్ నెహ్రూ పుట్టినరోజు సందర్భంగా నిర్వహించే బాలల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాలలో చదువుతున్న చిన్నారి విద్యా ర్థులు ఛాచా నెహ్రూ మరియు సమాజ సేవకులైన పోలీస్, డాక్టర్, ఆర్మీ, మదర్ థెరిస్సా,లాయర్,టీచర్, చెఫ్ వంటి వేషాదారణలతో ఆకట్టుకు న్నారు. అనంతరం విద్యార్థులు సాంప్రదాయ నృత్యాలతో ఆకట్టుకున్నారు. ఈ కార్యక్రమలో పాఠశాల కరెస్పాండంట్ బండి సుధాకర్ మాట్లాడుతూ నేటి బాలలే రేపటి భారత నిర్మాణానికి పూనాధులని మెరుగైన సమాజాన్ని నిర్మించాలని విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడారు.ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ లింగాల శ్రీకాంత్ గౌడ్, ఉపాధ్యాయులు మోహన్ గౌడ్,రవి, ముదాం బాబు,బీరయ్య,సర్దార్, కల్పన,శైలజ,నస్రీన్,సంధ్య, శ్రీవాణి విద్యార్థులు పాల్గొన్నారు

# మాదక ద్రవ్యాల పై వ్యాసరచన పోటీలు

**సూర్య మోర్తాడ్**




కేంద్రంలోని నవోదయ ఉన్నత పాఠశాల యందు లయన్స్ క్లబ్ ఆఫ్ మోర్తాడ్ ఆధ్వర్యంలో 'మాదకద్రవ్యాల' పై విద్యార్థులకు శుక్రవారం వ్యాసరచన పోటీలు నిర్వహించారు. ఈ పోటీలో గెలుపొందిన ముగ్గురు విద్యార్థుల వివరాలు ఈ విధంగా ఉన్నాయి. ప్రథమ బహుమతి తన్జీల ఆఫీన్, ద్వితీయ బహుమతి సహస్ర, తృతీయ బహుమతి నిహారిక లు గెలుపొందగా వారికి క్లబ్ తరఫున మెమొంటోలతో సత్కరించడం జరిగింది. అనంతరం క్లబ్ అధ్యక్షులు పబ్బ సంజీవ్ మాట్లాడుతూ చెడు అలవాట్లకు బానిసలు కావద్దని, చదువుపై శ్రద్ధ వహించాలని అన్నారు. ఇటు పాఠశాల కు అటు తల్లిదండ్రులకు గౌరవం దక్కేలా మంచిగా చదువుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో క్లబ్ సభ్యులు కస్ప లక్ష్మీనరసయ్యతో పాటు పలువురు సభ్యులు పాల్గొన్నారు.

# అభివృద్ధి కార్యక్రమాల పరిశీలన

**రాజంపేట సూర్య**



రాజంపేట మండలంలోని బస్వన్నపల్లి గ్రామాన్ని అధికారులు శుక్రవారం సందర్శించారు. ఈ సందర్భంగా గ్రామంలో నిర్మాణం పూర్తవుతున్న ఇందిరమ్మ ఇల్లును పరిశీలించి పనుల పురోగతిని తెలుసుకున్నారు. అనంతరం చేపట్టిన డ్రై డే కార్యక్రమాన్ని పరిశీలిస్తూ గ్రామంలో జరుగుతున్న శుభ్రత చర్యలను సమీక్షించారు. గ్రామంలోని ఇందిరమ్మ ఇండ్లు, తాగునీటి సమస్యలు, ఇతర స్థానిక సమస్యలపై ఇందిరమ్మ కమిటీ సభ్యులు, గ్రామ పెద్దలతో సమావేశం నిర్వహించారు. గ్రామ ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను అధికారులు అంచనా వేయగా, వాటి పరిష్కారానికి తగిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి అపర్ణ, ఎంపీడీఓ బాలకృష్ణ. డిప్యూటీ తాసిల్దార్ సంతోషి. పాల్గొన్నారు.

# ఇద్దరికీ జ్కెలు శిక్ష

**సూర్య బోధన్**

బోధన్ పోలీస్ స్టేషన్ పరిధిలో నిన్న గురువారం కొత్త బస్టాండ్ వద్ద వెహికల్ చెకింగ్ నిర్వహించగా బోధన్ పట్టణానికి చెందిన లక్ష్మీనారాయణ మరియు బోర్గాం గ్రామానికి చెందిన పోశెట్టి లు డ్రంక్ అండ్ డ్రైవ్ లో పట్టుబడగా వారిని స్పెషల్ జ్యూడిషియల్ సెకండ్ క్లాస్ మెజిస్ట్రేట్ శేష తల్ప సాయి ముందు హాజరు పరచగా పోశెట్టికి మూడు రోజుల జ్కెలు శిక్ష, లక్ష్మీనారాయణకు 7 (వారం) రోజుల జ్కెలు శిక్ష విధించారు.

# కృష్ణవేణి పాఠశాలలో ఘనంగా బాలల దినోత్సవం

**సూర్య బాల్కొండ/ముప్కాల్:**
ముప్కాల్ మండల కేంద్రంలో ఉన్న కృష్ణవేణి ఉన్నత పాఠశాలలో బాలల దినోత్సవం సందర్భంగా స్వయం పాలన దినోత్సవం ఘనంగా నిర్వహించారు. పాఠశాల విద్యార్థిని విద్యార్థులు ఉపాధ్యాయుల వేషధారణలో తరగతులకు వెళ్లి పాఠాలను బోధించారు. స్వాతంత్ర్య భారత తొలి ప్రధానమంత్రి పండిట్ జవహర్ లాల్ నెహ్రూ జయంతిని పురస్కరించుకుని ప్రతి సంవత్సరం నవంబర్ 14న బాలల దినోత్సవాన్ని నిర్వహిస్తున్న విషయం తెలిసిందే.పాఠశాల ప్రాంగణం పూలతో, బెలూన్లతో అలంకరించబడింది. కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా ముప్కాల్ మరియు బాల్కొండ లయన్స్ క్లబ్ సభ్యులు ఏఎస్ఐ తొగర్ల సురేష్ మరియు గ్రామ అభివృద్ధి




కమిటీ సభ్యులు పాల్గొన్నారు . అనంతరం నెహ్రూ చిత్రపటానికి పూలమాల దీప ప్రజ్వలన చేసి వేడుకను ప్రారంభించారు.విద్యార్థులు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు, నృత్యాలు, ఉపన్యాసాలు, స్వయంసేవ కార్యక్రమాలు అందరిని ఆకట్టుకున్నాయి. ఉపాధ్యాయుల వేషధారణలో వచ్చిన విద్యార్థులలో మొదటి మూడు విద్యార్థులను ఎంపిక చేసి వారికి బెస్ట్ టీచర్ సర్టిఫికెట్ తో పాటు మెమొంటోలను అతిథులు పంపిణీ చేయడం జరిగింది, ప్రిన్సిపాల్ కోట ప్రవీణ్ మాట్లాడుతూ, పిల్లలు మన దేశ భవిష్యత్తు వారి ప్రేమ, జ్ఞానం, క్రమశిక్షణతో ముందుకు సాగాలని సూచించారు. అలాగే నెహ్రూ పిల్లలపై ఉన్న ప్రేమను స్మరించుకున్నారు.. నెహ్రూ గారు మన దేశానికి చేసిన అభివృద్ధిని నెహ్రూ జీవిత చరిత్ర గురించి అనేక అంశాలపై విద్యార్థులకు వివరించారు.ఈ కార్యక్రమంలో బాల్కొండ,ముప్కాల్ లయన్స్ క్లబ్ సభ్యులు. మండల కేంద్రంలో ఏ ఎస్సై గా విధులు నిర్వహిస్తున్న తొగర్ల సురేష్. గ్రామ అభివృద్ధి కమిటీ సభ్యులు కట్ట మహేష్. స్కూల్ ప్రిన్సిపాల్. వైస్ ప్రిన్సిపల్. డైరెక్టర్లు ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

## కేరళ పాఠశాలలో ఘనంగా బాలల దినోత్సవ వేడుకలు

**- నేటి బాలలే రేపటి దేశ అభివృద్ధికి పునాదులు**

**సూర్య, నాగిరెడ్డిపేట్**



మండల కేంద్రంలోని కేరళ పాఠశాలలో శుక్రవారం బాలల దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. పాఠశాల ప్రధానోపా ధ్యాయురాలు నిర్మల జిమ్మీ, అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్ర మంలో పాఠశాలలోని చిన్నారులకు వ్యాసరచన, చిత్రలేఖన పోటీలను నిర్వహించారు..ఈ సందర్భంగా పాఠశా ల ప్రధానోపా ధ్యాయురాలు నిర్మల జిమ్మీ, మాట్లాడుతూ..భారత తొలి ప్రధా ని జవహర్లాల్ నెహ్రూ జన్మదినం పురస్కరించుకొని ప్రతి ఏటా నవంబర్ 14న బాలల దినోత్సవం జరుపుకుంటామన్నారు.విద్యార్థులకు తొలి ప్రధాని జవహర్ లాల్ నెహ్రూ దేశానికి చేసిన సేవల గురించి, బాలల హక్కుల గురించి విద్యార్థులకు అర్థమయ్యేలా వివరించారు. అనంతరం విజేతలైన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. బాలల దినోత్సవం సందర్భంగా పాఠశాలలోని 550 మంది విద్యార్థిని విద్యార్థులకు పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు నిర్మల జిమ్మీ పరీక్ష ప్యాడ్ లను ఉచితంగా వితరణ చేశారు. బాలల దినోత్సవ వేడుకలకు ముఖ్య అతిథులుగా పాఠశాల ఉపాధ్యాయులు, తల్లిదండ్రుల కమిటీ అధ్యక్షులు ప్రశాంత్, ఉపాధ్యక్షురాలు స్వప్న,లు హాజరయ్యారు. వీరిని పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు నిర్మల జిమ్మి శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. చిన్నారులు చాచా నెహ్రు వేషధారణలో పాఠశాలకు వచ్చి ఆకట్టుకున్నారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయుల బృందం విద్యార్థులు,తల్లిదండ్రులు, తదితరులు,పాల్గొన్నారు.

## లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో డయాబెటిస్ పరీక్షలు

**సూర్య బాల్కొండ**




బాల్కొండ మండలం కిసాన్ నగర్ లో లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఉచిత డయాబెటిస్ పరీక్షలు నిర్వ హించారు. ప్రపంచ డయాబె టిస్ దినోత్సవం సందర్భంగా సుమారు 250 మందికి రక్త పరీక్షలు నిర్వ హించినట్లు లయన్స్ క్లబ్ జిల్లా చైర్మన్ చాకు లింగం తెలిపారు. లయ న్స్ భవనంలో, గీత ఆశ్రమంలో, సీజే బీడీ కంపెనీలో పరీక్షలు నిర్వహించా రు. లయన్స్ క్లబ్ అధ్యక్షుడు దినేష్ పటేల్, కోశాధికారి వంశీ రెడ్డి పాల్గొన్నారు.

## మాక్లూర్ లో చోరీ

**సూర్య మాక్లూర్**



మండల కేంద్రంలో చోరీ జరిగిన ఘటన చోటుచేసుకుంది.మాక్లూర్ ఎస్ఐ రాజశేఖర్ కథనం ప్రకారం గుండ్ల పెద్దన్న ఇంట్లో గురువారం అర్ధరాత్రి గుర్తు తెలియని దుండగులు రెండున్నర కిలోల వెండి, రెండు లక్షల యాభై వెయ్యిలు ఎత్తుకెళ్లినట్టు తెలిపారు.ఘటన స్థలాన్ని నార్త్ రూరల్ సీఐ శ్రీనివాస్ పరిశీలించారు.బాధితుడి పిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ రాజశేఖర్ తెలిపారు.

## విద్యార్థులు కష్టపడి చదివి పరీక్షల్లో విజయం సాధించాలి

**- జిల్లా విద్యాశాఖాధికారి రాజు**

**సూర్య, నాగిరెడ్డిపేట్**




విద్యార్థులు కష్టపడి చదివి పరీక్షల్లో విజయం సాధించాలని జిల్లా విద్యాశాఖ అధికారి రాజు అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని తెలంగాణ ఆదర్శ పాఠశాలలో విద్యార్థి మండలి ప్రమాణ స్వీకార కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహిం చారు. ఈ ప్రమాణ స్వీకార కార్యక్రమానికి డీఈవో రాజు ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పదవ తరగతి విద్యార్థులు లక్ష్యసాధనతో చదువుతూ వార్షిక పరీక్షల్లో విజయం సాధించి ఉత్తమ ప్రతిభను కనబరచాలని విద్యార్థులకు సూచించారు. పదవ తరగతి వార్షిక పరీక్షల్లో మెరుగైన ఫలితాలు సాధించేందుకు జిల్లాలోని అన్ని పాఠ శాలల్లో ఉత్తమ విద్యా బోధన అందిస్తున్నామన్నారు. విద్యార్థుల మండలికి జెండాలు, షాషెస్, బ్యాడ్జలను డీఈవో అందజేశారు. విద్యార్థులు నిర్వహి ంచిన మార్చ్ పాస్ట్‌ను వీక్షించి, బృందాల (హౌస్ టీమ్స్) నుండి గౌరవ వందనం స్వీకరించారు. పాఠశాల విద్యా బోధనలో ప్రిన్సిపాల్ ఉపాధ్యా యుల కృషిని ఆయన ప్రశంసించారు. దసరా సెలవుల్లో ఇంటర్న్‌షిప్ పూర్తి చేసిన ఇంటర్మీడియట్ విద్యార్థులకు డీఈఓ సర్టిఫికెట్లను అందజేశారు. అనంతరం డిఈఓ రాజును పాఠశాల ప్రిన్సిపాల్ ఉపాధ్యాయులు శాలువా కప్పి జ్ఞాపికతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ రాంప్రసాద్, గోపాల్ పేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు వెంకట్ రాంరెడ్డి, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.


## రేపే బ్రహ్మాండంగా కార్తీకదీపం

**సూర్య కామారెడ్డి టౌన్**

కార్తీక మాసంలో నిర్వహించే కార్తీక దీపోత్సవాన్ని దివ్యహస్తం ట్రస్ట్ ఆధ్వర్యంలో ఆదివారం రోజున బ్రహ్మశ్రీ గంగవరం ఆంజనేయ శర్మ గారి సారథ్యంలో ఆదివారం సాయంత్రం ఐదు గంటలకు శ్రీ సరస్వతీ విద్యా మందిర్ ప్రాంగణంలో భక్తుల మధ్య అంగరంగ వైభవంగా కార్తీకదీపం జరుపుదామని ఒక ప్రకటనలో చింతల పోషవ్వ కామారెడ్డి సిటీ కేబుల్ సౌజన్యంతో సహకారంతో ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని తెలియజేశారు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్తీక దీపోత్సవం విజయవంతం చేయాలని గంగవరం ఆంజనేయ శర్మ గారు తెలియజేశారు.

## స్వయం పాలన దినోత్సవం సందడి

**సూర్య రాజంపేట**



బాలల దినోత్సవం సందర్భంగా రాజంపేట మండలంలోని బసన్న పల్లి గ్రామంలో ఎస్.పి.ఆర్.కె పాఠశాలలో శుక్రవారం స్వయం పాలన దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఇందులో విద్యార్థు లు ఉపాధ్యాయులుగా, ప్రధానోపాధ్యా యులుగా వ్యవహరిస్తూ రోజువారీ పాఠశాల కార్యాచరణను నిర్వహించారు. ఈ కార్యక్రమం ద్వారా పిల్లల్లో నాయకత్వ లక్షణాలు, బాధ్యతాయుతమైన వ్యవహార శైలి పెంపొందుతాయ ని ప్రధానోపాధ్యాయులు సుమలత శ్యామ్ రెడ్డి తెలిపారు. విద్యార్థులు నిర్వ హించిన తరగతులు, శాస్త్రోక్తంగా చేపట్టిన విధులు కార్యక్రమానికి ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. అనంతరం ఆటలు, వినోద కార్యక్రమాలు నిర్వహించగా పాఠశాల ఆవరణ విద్యార్థుల సందడితో కళకళలాడింది.

## ఘనంగా సీనియర్ సిటిజన్స్ దినోత్సవం

**సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి**



ప్రపంచ నేషనల్ సీనియర్ సిటిజన్స్ దినోత్సవ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం జరిపే వారోత్సవాల సందర్భంగా కామారెడ్డి సీనియర్ సిటిజన్ ఫోరంలో శుక్రవారం రోజున అధ్యక్షులు పున్న రాజేశ్వర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన ప్రారంభించిన క్యారం, రమ్మీ కబ్, ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు పీవీ నరసింహం, కార్యదర్శి మోహన్ రెడ్డి, పురుషోత్తం, కార్యవర్గ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## కంప్యూటర్లను వితరణ చేసిన ఎమ్మెల్యే

**సూర్య- బిక్కనూర్**



మండలంలోని పెద్దమల్లారెడ్డి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు శుక్రవారం ఎమ్మెల్యే కాటిపల్లి వెంకట రమణారెడ్డి డీప్ అనే స్వచ్ఛంద సంస్థ సహకారంతో ఐదు కంప్యూటర్లను వితరణ చేశారు. అనంతరం ఏటీఎల్ ల్యాబ్ ను సందర్శించి విద్యార్థులు తయారుచేసిన వినూత్నమైన ప్రయోగాలను తిలకించి విద్యార్థులను అభినందించారు. ఈ కార్యక్రమంలో మండల విద్యా వనరుల అధికారి రాజా గంగారెడ్డి,పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు ప్రసూనాదేవి, ఎన్సిసి అధికారి అనిల్ కుమార్, పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థులున్నారు

## బాధ్యతల స్వీకరణ

**సూర్య మాక్లూర్**



మాక్లూర్ మండల పరిషత్ ప్రత్యేక అధికారిగా రోహిత్ రెడ్డి (జిల్లా ఇంచార్జి పశువైద్యాధికారి)శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు.ఈ సందర్భంగా ఎంపీడీవో బ్రహ్మానంద రెడ్డి శాలువాతో సన్మానించారు.ఈ కార్యక్రమంలో ఎంపీవో బాలమణి,సీనియర్ అసిస్టెంట్ పద్మ,తదితరులు పాల్గొన్నారు.

### ఇంటి నిర్మాణాన్ని ఆపాలని

## ఎంపీడీవో కు గ్రామస్తుల ఫిర్యాదు

**సూర్య నిజాంసాగర్**



మండలంలోని మాగి గ్రామంలో ప్రభుత్వ స్థలంలో అక్రమంగా నిర్మిస్తున్న ఇంటి నిర్మాణాన్ని ఆపాలని గ్రామస్తులు ఎంపీడీవో శివ రామ కృష్ణ, ఎంపీఓ అనిత రెడ్డి లకు శుక్రవారం ఫిర్యాదు చేశారు. గ్రామంలో ధర్మ శాల వెనుకల గల ప్రభుత్వ భూమిలో గ్రామానికి చెందిన మెంగారం లక్ష్మి భర్త శ్రీనివాస్ కబ్జా చేసి ఇందిరమ్మ ఇంటిని నిర్మిస్తు న్నారని తెలిపారు. గతంలో సైతం వేరే వ్యక్తులు ఆ ప్రభుత్వ భూమిని కబ్జాకు పాల్పడగా అధికారులు వచ్చి ఆపారు అన్నారు. ప్రస్తుతం అదే భూమిని కబ్జాకు పాల్పడి ఇంటి నిర్మాణం చేపడుతున్న వ్యక్తిపై చర్యలు తీసుకోవాలని మాగి గ్రామస్తులు దరఖాస్తులో పేర్కొన్నారు.తహసీల్దార్ కార్యాలయంలో ఫిర్యాదు చేయడం జరిగిందని, గ్రామపంచాయతీ కార్యదర్శి కి సైతం ఫిర్యాదు చేయడం జరిగిందన్నారు.

## బీహార్ లో బిజెపి విజయకేతనం తో సంబరాలు

**సూర్య రెంజల్**



బీహార్ ఎన్నికల్లో బిజెపి విజయకేతనం ఎగరవేయడం తో మండలంలోని బిజెపి నాయకులు సంబరాలను ఘనంగా జరుపుకున్నారు. శుక్రవారం రెంజల్ మండలంలోని సాటాపూర్ చౌరస్తాలో భారతీయ జనతా పార్టీ మండల శాఖ ఆధ్వర్యంలో టపాసులు పేల్చి, స్వీటను పంచి సంబరాలు జరుపుకున్నారు. సందర్భంగా బిజెపి జిల్లా మాజీ ఉపాధ్యక్షులు మేక సంతోష్ మాట్లాడుతూ... బీహార్ అసెంబ్లీ ఎన్నికల్లో బిజెపి విజయకేతనం ఎగరవేయటం సంతోషకరమని, భారత ప్రధాని మోదీ చేస్తున్న అభివృద్ధిని చూసే బీహార్ ప్రజలు బిజెపికి పట్టం కట్టారని అన్నారు. ఈ సంబరాలు బిజెపి మాజీ మండల అధ్యక్షులు గోపికృష్ణ, బిజెపి మండల ప్రధాన కార్యదర్శి గంగా ప్రసాద్, ఇర్ల రాజు, బిజెపి నాయకులు మోహన్ రెడ్డి, అజయ్, శంకర్, భూమన్న, నాగనాథ్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# శ్రీవాణి విద్యాలయం లో ఘనంగా స్వయంపాలన దినోత్సవం..!

- ప్రిన్సిపాల్ తోట నాగభూషణం.

సూర్య ఎల్లారెడ్డి

ఎల్లారెడ్డి శ్రీవాణి విద్యాలయంలో శుక్రవారం స్వయంపాలన దినోత్సవం ను ఘనంగా నిర్వహించారు దివంగత మాజీ ప్రధాని జవహర్లాల్ నెహ్రూ జన్మదినోత్సవం ను పురస్కరించుకొని శుక్రవారం బాలల దినోత్సవం సందర్భంగా శ్రీవాణి విద్యాలయంలో స్వయంపాలన దినోత్సవం నిర్వహించారు విద్యార్థిని విద్యార్థులు



ఉపాధ్యాయులుగా మారి తోటి విద్యార్థులకు పాఠాలు బోధించారు అనంతరం ప్రిన్సిపల్ తోట నాగభూషణం మాట్లాడుతూ జవహర్లాల్ నెహ్రూ ముద్దు పేరు చాచా నెహ్రూ బాల్యాన్ని ఆనందంగా పిల్లలకు అందించాలని అని అన్నారు పిల్లలు విద్యాభివృద్ధిలో తల్లిదండ్రుల పాత్ర కీలకం విద్యార్థినీ విద్యార్థుల తల్లిదండ్రులను భాగస్వాములుగా చేస్తూ బాలల దినోత్సవం ను ప్రతి సంవత్సరం ఒక పండుగ వాతావరణం లో జరిగే విధంగా చూస్తున్నామని వారు అన్నారు ,ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయ విద్యార్థులు , తదితరులు ఉన్నారు

# ప్రీ మెట్రిక్ ఉపకార వేతనాల కొరకు దరఖాస్తుల ఆహ్వానం

సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి

2025–26 విద్యా సంవత్సరానికి కామారెడ్డి జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలల్లో 5వ తరగతి నుండి పదవ తరగతి వరకు చదువుతున్న ఎస్సీ విద్యార్థులకు అలాగే ప్రభుత్వం గుర్తించిన అన్ని ప్రైవేటు పాఠశాలల్లో యుడైస్ కోడ్ ఉన్న పాఠశాలల్లో 9వ మరియు పదవ తరగతిలో చదువుతున్న ఎస్సీ విద్యార్థుల కోసం 2025 26 విద్యాసంవత్సరానికి ప్రీ మెట్రిక్ ఉపకార విధానాల దరఖాస్తుల ఆహ్వానిస్తున్నట్లు జిల్లా షెడ్యూల్ కులాల అభివృద్ధి అధికారి వెంకటేష్ ఒక ప్రకటనలో తెలిపారు అయిన విద్యార్థిని విద్యార్థులు ఆన్లైన్లో దరఖాస్తుకునే విధంగా ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కామారెడ్డి జిల్లాలోని ప్రభుత్వ ప్రైవేటు పాఠశాలల విద్యార్థులు వినియోగించుకో వాలన్నారు. అర్హులైన విద్యార్థులు తమ పాఠశాలల ప్రధానోపాధ్యాయుల మార్గదర్శకత్వంలో ఈ పాస్ వెబ్సైట్ ద్వారా ఆన్లైన్లో దరఖాస్తు చేసుకోవాలి. దరఖాస్తు చేసిన తర్వాత విద్యార్థులు ఆన్లైన్ అప్లికేషన్ కు హార్డ్ కాపీలను సంబంధిత ప్రభుత్వ ప్రైవేటు పాఠశాలల ప్రధానోపాధ్యాయులు జిల్లా షెడ్యూల్ కులాల అభివృద్ధి అధికారి కార్యాలయంలో సంబంధిత ధ్రువీకరణ పత్రాలు జతపరిచి సమర్పించాలని ఆయన తెలిపారు. దరఖాస్తు తో పాటు జతపరచవలసిన పత్రాలు.... కుల ధ్రువీకరణ పత్రం ఆదాయ ధ్రువీకరణ పత్రం విద్యార్థి బ్యాంక్ పాస్ బుక్ జిరాక్స్ స్టడీ సర్టిఫికెట్లు పాస్పోర్ట్ సైజు ఫోటో ఒకటి సంబంధిత పత్రాలను జతపరచవలసి ఉంటుందని జిల్లా షెడ్యూల్ కులాల అభివృద్ధి అధికారి వెంకటేష్ ఒక ప్రకటనలో తెలిపారు.

### బిహార్ అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీ విజయం

## పట్ల లీగల్ సెల్ న్యాయవాదుల విజయోత్సవం

సూర్య ఇందూర్



బిహార్ రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీ నాయకత్వం లోని ఎన్ డి ఎ కూటమి ఘన విజయం సాధించడం పట్ల శుక్రవారం రోజు నిజామాబాద్ జిల్లా కోర్టు ఎదుట లీగల్ సెల్ న్యాయవాదులు టపాకాయలు కాల్చి మిఠాయిలు పంచుకుని ఘనంగా విజయోత్సవాలు నిర్వహించారు ఈ సందర్భంగా న్యాయమాత పరిషత్ జిల్లా అధ్యక్షుడు మల్లెపూల జగన్మోహన్ గౌడ్ మాట్లాడుతూ బీహార్ రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల్లో భారతీయ జనతా పార్టీ నేతృత్వంలోని ఎన్డీఏ కూటమి భారీ మెజార్టీతో 200 స్థానాలకు విజయం సాధించడం పట్ల ప్రధానమంత్రి నరేంద్ర మోడీ గారి నాయకత్వం లో చ చేపడుతున్నటువంటి అభివృద్ధికి బీహార్ ప్రజలు బీజేపీ మరొకసారి పట్టం కట్టిన బిజెపి పట్ల ప్రజల విశ్వాసాన్ని పొందినట్లుగా భావిస్తున్నామని కాంగ్రెస్ పార్టీ ఎన్ని కుట్రలు కుతంత్రాలు చేసినప్పటికీ ప్రజల విశ్వాసాన్ని పొంద లేదని అభివృద్ధిని ప్రజలు ఆకాంకించారని ఈ విజయం విహార్ ప్రజలకి అంకితం చేస్తున్నామని నరేంద్ర మోడీ గారి నాయకత్వం లోని బిజెపి ప్రభుత్వం దేశంలో దేశభద్రత దేశ అభివృద్ధి ధ్యేయంగా పనిచేస్తుం దని మరోసారి బీహార్ ప్రజలు రుజువు చేసిన బీహార్ ప్రజలకు కృతజ్ఞతలు చెబుతున్నారని అన్నారు ఈ కార్యక్రమంలో లీగల్ సెల్ న్యాయవాదులు బిట్ల రవి వసంతరావు మాణిక్ రాజ్ రుయాడి రాజేశ్వర్ సంతోష్ నాగ్ రేంజర్ల సురేష్ రంజిత్ సుతారి జయప్రకాష్ లో హియ మృత్యుంజయ శర్మ పాల్గొన్నారు.

## మైనారిటీ పాఠశాలలో ఘనంగా బాలల దినోత్సవం..!

- ప్రిన్సిపల్ రఫత్

సూర్య ఎల్లారెడ్డి



ఎల్లారెడ్డి మండల కేంద్రంలోని తెలంగాణ మైనారిటీ బాలుర గురుకుల పాఠశాలలో శుక్రవారం భారత రాష్ట్ర తొలి ప్రధానమంత్రి జవహర్లాల్ నెహ్రూ జయంతిని పురస్కరించుకుని బాలల దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ప్రిన్సిపల్ రఫత్ ఆధ్వర్యంలో చాచా నెహ్రూ చిత్రపటానికి పూలమాల వేసి నివాళు లర్పించారు. భారతదేశ స్వాతంత్రోద్యమంలో జవహర్లాల్ నెహ్రూ పాత్ర, ప్రధానిగా దేశానికి అందించిన సేవలను విద్యార్థులకు వివరించారు. జాతీయ నాయకుల జీవిత చరిత్రను తెలుసుకొని విద్యార్థులు స్ఫూర్తి పొందాలన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కోఆర్డినేటర్ బాలరాజు, ఉపాధ్యాయులు ప్రవీణ్ కుమార్, ఖాజా, గంగాధర్, శేఖర్, నాగరాజు, సంతోష్, అనురాధ, శ్రీదేవి, జ్యోతి, రిజ్వానా బేగం, డిప్యూటీ వార్డెన్ నబీ , సిబ్బంది పాల్గొన్నారు.

## ఆదర్శ పాఠశాలలో ఘనంగా బాలల దినోత్సవం

- హాజరైన మండల విద్యాశాఖ అధికారి బట్టు రాజేశ్వర్
- ఆకట్టుకున్న ఫుడ్ ఫెస్టివల్

సూర్య బాల్కొండ



నేటి బాలలే రేపటి పౌరులు అని, బాలలు విద్యార్థి దశ నుండే సక్రమంగా క్రమశిక్షణను అలవర్చుకొని సమాజానికి దేశానికి మంచి పేరు ప్రతిష్టలు తీసుకురావాలని మండల విద్యాశాఖ అధికారి బట్టు రాజేశ్వర్ కొనియాడారు. మండల కేంద్రంలోని ఆదర్శ పాఠశాల మరియు కళాశాలలో బాలల దినోత్సవం సందర్భంగా మండల విద్యాశాఖ అధికారి భట్టు రాజేశ్వర్ ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా మండల కేంద్రం లోని ఆదర్శ పాఠశాలలో విద్యార్థులు పలు పోటీలలోనూ మరియు రంగాల లోనూ ఉత్తమ ప్రతిభను ప్రదర్శించి సమాజానికి మంచి పేరు తెస్తున్నారని కొనియాడారు. పాఠశాలలో విద్యార్థులకు మార్గదర్శనం చేస్తున్న ప్రిన్సిపల్ శ్రీనివాస ప్రసాద్ ని ప్రత్యేకంగా అభినందించారు. అదేవిధంగా ప్రభుత్వ ఆదేశానుసారం పాఠశాలలో తల్లిదండ్రుల సమావేశాన్ని నిర్వహించి విద్యార్థుల స్థితిగతులను తల్లిదండ్రులకు తెలపడము మరియు వారి యొక్క తల్లిదండ్రుల సూచనలు సలహాలు స్వీకరించడం జరిగింది. బాలల దినోత్సవం సందర్భంగా విద్యార్థులు చేసిన నృత్యాలు ఆటపాటలు అటు ఉపాధ్యాయులను ఇటు తల్లిదండ్రులను ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో ఆదర్శ పాఠశాల ప్రిన్సిపల్ శ్రీనివాస ప్రసాద్, పిఆర్టియు మండల అధ్యక్షులు వేల్పూరి శ్రీనివాస్, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఇన్చార్జి హెడ్మాస్టర్ ప్రశాంత్ కుమార్, ఉపాధ్యాయుడు పాండు, వైస్ ప్రిన్సిపల్ గణేష్, మరియు ఉపాధ్యాయ సిబ్బంది తల్లిదండ్రులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## స్వయం పాలన దినోత్సవం సందడి

సూర్య రాజంపేట



బాలల దినోత్సవం సందర్భంగా రాజంపేట మండలంలోని బసన్న పల్లి గ్రామంలో ఎస్.పి.ఆర్.కె పాఠశాలలో శుక్రవారం స్వయం పాలన దినోత్స వాన్ని ఘనంగా నిర్వహించారు. ఇందులో విద్యార్థులు ఉపాధ్యాయులుగా, ప్రధానోపాధ్యాయులుగా వ్యవహరిస్తూ రోజువారీ పాఠశాల కార్యాచరణను నిర్వహించారు. ఈ కార్యక్రమం ద్వారా పిల్లల్లో నాయకత్వ లక్షణాలు, బాధ్యతాయుతమైన వ్యవహార శైలి పెంపొందుతాయని ప్రధానోపాధ్యాయులు సుమలత శ్యామ్ రెడ్డి తెలిపారు. విద్యార్థులు నిర్వహించిన తరగతులు, శాస్త్రోక్తంగా చేపట్టిన విధులు కార్యక్రమానికి ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. అనంతరం ఆటలు, వినోద కార్యక్రమాలు నిర్వహించగా పాఠశాల ఆవరణ విద్యార్థుల సందడితో కళకళలాడింది.

## చేప పిల్లల పంపిణీ

సూర్య బీబీపేట



బీబీపేట్ మండల కేంద్రంలో శుక్రవారం నాడు బీబీపేట్ పెద్ద చెరువులో మత్స్యసహకార సంఘము ఆధ్వర్యంలో కామారెడ్డి శాసనసభ్యులు కాటిపల్లి వెంకటరమణారెడ్డి చేతుల మీదుగా చేప పిల్లల ను వదిలారు. గ్రామాలలో చెరువులు నిండటంతో ప్రభుత్వం మత్య కారులకు చేప పిల్లలు పంపిణీ చెనట్లు జిల్లా మత్స్యశాఖ వారు తెలిపారు. ఈ కార్యక్రమంలలో నాయకులు, అధికారులు ,మత్య సహకార సంఘం అధ్యక్షుడు, సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## బాన్సువాడ విద్యార్థులకు ప్రత్యేక సన్మానం

సూర్య బాన్సువాడ రూరల్



కామారెడ్డి జిల్లా కేంద్రంలో బాలల దినోత్సవం సందర్భంగా పోలీసు శాఖ నిర్వహించిన ట్రాఫిక్ అవగాహన సదస్సుకు బాన్సువాడ నుండి వివిధ పాఠశాల లకు చెందిన పది మంది విద్యార్థులు హాజరయ్యా రు.ఎస్పీఆధ్వర్యంలో నిర్వహించిన ట్రాఫిక్ నియమా లు, రోడ్డు భద్రత,సామాజిక బాధ్యతపై ప్రత్యేక అవ గాహన కార్యక్రమాలలో విద్యార్థులుచురుకుగా పాల్గొన్నారు.సదస్సు అనంతరం బాన్సువాడకు చేరుకున్న విద్యా ర్థులను స్థానిక సీఐ శ్రీధర్ ప్రత్యేక బహుమతులు అందజేసి అభినందించారు.విద్యా ర్థులు ఎల్లప్పుడూ సామాజిక సేవలో భాగస్వాములు కావాలని, సమాజంలో మార్పు తీసుకురాగల శక్తి విద్యార్థులదేనని ఆయన ఈ సందర్భంగా పిలుపునిచ్చారు.

## భారీ మెజార్టీతో గెలుపొందిన జూబ్లీహిల్స్ అభ్యర్థి నవీన్ యాదవ్

- ప్రభుత్వ సలహాదారులు షబ్బీర్ అలీ

సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి



జూబ్లీహిల్స్ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి నవీన్ యాదవ్ ని భారీ మెజారిటీతో గెలిపించిన జూబ్లీహిల్స్ ప్రజలకు కాంగ్రెస్ కార్యకర్తలకు ధన్యవాదాలు తెలిపిన ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ అలీ షబ్బీర్ ఎన్నికల్లో గెలుపొందిన నవీన్ యాదవ్ కి శుభాకాంక్షలు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారధ్యంలో గెలుపుకు కృషి చేసిన పిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ మరియు మంత్రులకు ఏఐసిసి ప్రతినిధులకు ప్రత్యేక ధన్యవాదాలు జూబ్లీహిల్స్ నియోజకవర్గ ప్రజా సమస్యలు తీర్చి అభివృద్ధి పథంలో నడిపిస్తామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మరియు నవీన్ యాదవ్ గారి ద్వారా జూబ్లీ హిల్స్ నియోజకవర్గాన్ని అభివృద్ధి చేసి ప్రగతి పథంలో ముందు వరుసలో ఉంచుతాం షబ్బీర్ అలీ అన్నారు .

## నేటి బాలలే రేపటి పౌరులు

- పాఠశాల కరస్పాండెంట్ శేఖర్ యాదవ్

సూర్య బీర్కూర్



నేటి బాలలే రేపు దేశాన్ని అభివృద్ధి పరిచే పౌరులని పాఠశాల కరస్పాండెంట్ శేఖర్ యాదవ్ అన్నారు. బాలల దినోత్సవాన్ని పురస్కరించుకొని సన్ వే పాఠశాలలో బాల బాలికలకు ఆటల పోటీలు నిర్వహించారు. కరస్పాండెంట్ శేఖర్ యాదవ్ మాట్లాడుతూ నెహ్రూ ను ఆదర్శంగా తీసుకుని ఆయన అడుగుజాడల్లో నడవాలని, దేశానికి ఉత్తమ పౌరులుగా ఎదగాలని అన్నారు.అనంతరం ఆట పోటీలలో గెలిచినటువంటి విద్యార్థులకు ప్రధానోపాధ్యాయుడు నాగ పరమేశ్వర్ బహుమతులను అందజేశారు. పాఠశాలలో విద్యార్థులు నెహ్రూ వేషధారణలో అలరించారు. కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు హనుమంతరావు, ఫణీంద్ర, రాము తదితరులు ఉన్నారు.

## మోడల్ స్కూల్లో ఘనంగా స్వయంపాలన దినోత్సవం..!

- ప్రిన్సిపాల్ గాంధీ

సూర్య ఎల్లారెడ్డి

ఎల్లారెడ్డి మోడల్ స్కూల్లో శుక్రవారం స్వయంపాలన దినోత్సవం ను ఘనంగా నిర్వహించారు దివంగత మాజీ ప్రధాని జవహర్లాల్ నెహ్రూ జన్మదినోత్సవం పురస్కరించుకొని శుక్రవారం బాలల దినోత్సవం సందర్భంగా మోడల్ స్కూల్లో స్వయంపాలన దినోత్సవం నిర్వహించారు విద్యార్థిని విద్యార్థులు ఉపాధ్యాయులుగా మారి తోటి విద్యార్థులకు పాఠాలు బోధించారు ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయ విద్యార్థులు సానియా, మధుమిత, ప్రజ్ఞ, వసంత, పాఠశాల ప్రిన్సిపల్ గాంధీ, అధ్యాపకులు జహంగీర్, ప్రియదర్శిని, రాజశేఖర్, లక్ష్మణ్ సింగ్, విద్యారమణ, తదితరులు ఉన్నారు

# బాల్యాన్ని సంతోషంగా ఆస్వాదించాలి జిల్లా సంక్షేమ అధికారిని

**సూర్య ఇందూర్**

దివ్యాంగ విద్యార్థులైనప్పటికీ దేశ స్వాతంత్ర్య సమరయోధుల వేషధారణలో అందంగా ముస్తాబై బాలల దినోత్సవం రోజు దేశం మీద ప్రేమ దేశ ఐక్యతను మరింత పెంపొందించే విధంగా సాంస్కృతిక ప్రదర్శన ద్వారా చెప్పడం ఎంతో సంతోషంగా ఉందని జిల్లా సంక్షేమాధికారిని రసూల్ బి అభినందించారు... ది వింగ్స్ ఆఫ్ ఇండియా అనే బుక్ ద్వారా జవహర్ లాల్ గారికి పిల్లల మీద వున్న అమితమైన ప్రేమ ఆప్యాయతను తెలియజేశారని వారు పేర్కొన్నారు... నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని స్నేహ సొసైటీ ఫర్ రూరల్ రీకన్స్ట్రక్షన్ దివ్యాంగుల పాఠశాలలో (బాలల దినోత్సవ) చిల్డ్రన్స్ డే వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జిల్లా సంక్షేమ అధికారిని రసూల్ బి హాజరయ్యారు. ఈ సందర్భంగా విద్యార్థులు దేశ స్వాతంత్ర్య సమరయోధుల రూపాలలో వేషధారణతో విభిన్న పలు సాంస్కృతిక ప్రదర్శనలను తిలకించి



సంతోషం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి ఒక్కరికి ముందుగా బాలల దినోత్సవం వేడుకల శుభాకాంక్షలు తెలియజేశారు. పండిత్ జవార్ లాల్ నెహ్రూ దేశ ఐక్యత, స్వాతంత్ర్యం కోసం మరియు పిల్లలంటే ఎందుకు అంత మక్కువ అన్న విషయాలను క్లుప్తంగా విద్యార్థిని విద్యార్థులకు తెలియజేశారు. జైల్లో ఉన్నప్పటికీ గాను తన కూతురు మీద ఉన్న ప్రేమానురాగాలతో మరియు చిన్నారులపై ఉన్న ప్రేమతో పక్షులు పువ్వులు గాలి బుగ్గలు మరియు పిల్లల మీద ఉన్న అమితమైన ప్రేమను దృష్టిలో ఉంచుకొని ది వింగ్స్ ఆఫ్ ఇండియా అనే బుక్కును రచించారని తెలియజేశారు. ప్రత్యేకంగా పాఠశాల గురించి విద్యార్థినీ విద్యార్థుల గురించి చెప్పాల్సిన పని కనబడడం లేదని వారు అన్నారు. దివ్యాంగుల విద్యార్థుల ఉన్నతి కోసం ఇన్ని సంవత్సరాలుగా కృషి చేస్తున్న స్నేహ సొసైటీ కార్యదర్శి ఎస్. సిద్దయ్య,అందుల ప్రత్యేక పాఠశాల ప్రిన్సిపాల్ జ్యోతి, మానసిక వికలాంగుల ప్రత్యేక పాఠశాల ప్రిన్సిపాల్ రాజేశ్వరి మరియు స్నేహ సొసైటీ సిబ్బందిని వారు అభినందించారు. అనంతరం పలు సాంస్కృతిక ప్రదర్శనలు విద్యార్థులు ప్రదర్శించారు. అనంతరం ముఖ్య అతిథులుగా హాజరైన డాక్టర్ మనోజ్ సాయి, గైనకాలజీ వైద్యులు డాక్టర్ ఇందు, దయానంద్, రమణారెడ్డి,జీవన్ రావు,సుధాకర్ మరియు ఆయా రంగాల్లో తమ ప్రతిభను కనబరుస్తూ పదిమంది పిల్లలకు ఆదర్శంగా నిలుస్తున్న విద్యార్థిని, విద్యార్థులను శాలువాలతో ఘనంగా సన్మానించారు. సాంస్కృత ప్రదర్శనలు ప్రదర్శించిన విద్యార్థులకు బహుమతులను అందజేశారు.

## బాలల చట్టాలపై అవగాహన కలిగి ఉండాలి

**సూర్య- బిక్కనూర్**




బాల బాలికల సంరక్షణ, హక్కుల చట్టాలపై ప్రతి ఒక్కరు అవగాహన కలిగి ఉండాలని,జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి టి.నాగరాణి అన్నారు. జిల్లా న్యాయ సేవాధికార సంస్థ, జిల్లా మహిళా సాధికారిక కేంద్రం,సాధన స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో శుక్రవారం భిక్కనూరు జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో చిల్డ్రన్స్ డే కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు వారి తల్లిదండ్రులకు చట్టాలు, వాటి పని తీరుపై అవగాహన కల్పించారు. అనంతరం నాగరాణి మాట్లాడుతూ చిన్న పిల్లలు స్వేచ్ఛాయుత వాతావరణంలో జీవించాలని వారికి ఎలాంటి ఇబ్బందులు కలగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఫోక్సో,బాల్యవివాహాలు,బాల కార్మిక చట్టాలపై అవగాహన కల్పించారు. చిన్నారులు ఎలాంటి ఇబ్బందులకు ఎదురైనా తల్లిదండ్రులకు లేదా బంధువులకు తెలియజేయాలని సూచించారు. విద్యార్థులు విద్యార్థి దశలో చదువుతోపాటు సమాజ సేవ దేశ ప్రగతికి కృషి చేయాలని, ఉన్నత లక్ష్యాలను నిర్దేశించుకుని వాటి సాధనకు కృషి చేయాలని ఎంఈఓ రాజ్ గంగారెడ్డి సూచించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు,విద్యార్థులు వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## సహకార వ్యవస్థ ద్వారా రైతులకు ఎంతో లబ్ధి

**- సొసైటీ చైర్మన్ రాజాగౌడ్**

**సూర్య- బిక్కనూర్**



సహకార వ్యవస్థ ద్వారా రైతులకు ఎన్నో ప్రయోజనాలు ఉన్నాయని, మండలంలోని పెద్ద మల్లారెడ్డి సింగిల్ విండో సొసైటీ చైర్మన్ బాలగోని రాజ గౌడ్ చెప్పారు. శుక్రవారం72 వ అంతర్జాతీయ సహకార వారోత్సవాలను పురస్కరించుకుని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘ కార్యాలయ ఆవరణలో సహకార జెండాను ఎగరవేశారు. ఈ సందర్భంగా సొసైటీ ద్వారా రైతులకు కలుగుతున్న ప్రయోజనాలను వివరించారు. ఈ కార్యక్రమంలో సొసైటీ ఉపాధ్యక్షుడు గుడిసె విఠల్, సంఘ డైరెక్టర్లు చల్మెడ బాబు, లింగి బాగయ్య,మంద రాములు,నట్టా లింగం, సీఈఓ మోహన్ గౌడ్, సిబ్బంది, రైతులు పాల్గొన్నారు

## బాలల దినోత్సవ వేడుకలను నిర్వహించిన లైన్స్ క్లబ్ ఆఫ్ హైదరాబాద్ సంస్కృతి ప్రతినిధులు

**సూర్య ఇందూర్**




లైన్స్ క్లబ్ ఆఫ్ హైదరాబాద్ సంస్కృతి ఆధ్వర్యంలో నేడు గుపన్ పల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో బాలల దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్దులకు జీవన శైలి- నైపుణ్యత పై అవగాహన కల్పించారు అలాగే చొక్కా గుండీలు ఉండిపోతే వేసుకొన్న చొక్కా పనికి రాకుండాపోదని తిరిగి ఉండిన చొక్కా గుండీ కుట్టుకోవడం ద్వారా తిరిగి దానిని వాడవచ్చని చొక్కా గుండి కుట్టుకునే విధానాన్ని నేర్పించారు మనం చేయి గల పనులను మనమే చేసే విధానాన్ని ఇప్పటినుండే నేర్చుకోవాలని తెలిపారు. జీవితంలో ఒడిదుడుకుల వచ్చాయని భయపడితే మన లక్ష్యం అక్కడే ఆగిపోతుందని ఎదురయ్యే ఇబ్బందులను అధిగమించుకుంటు వేళితే విజయం సాధించవచ్చాని అన్నారు ఈ కార్యక్రమంలో పాఠశాల హెడ్మాస్టర్ శకుంతల లైన్స్ క్లబ్ ఆఫ్ హైదరాబాద్ సంస్కృతి సర్విస్ హకో- ఆర్డినేటర్ డాక్టర్ మద్దుకూరి సాయిబాబు,లైన్ డైరేక్టర్ సుజాత రెడ్డి,మరియు పాఠశాల అధ్యాపకులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## బిజెపి శ్రేణుల సంబరాలు

**సూర్య బోధన్**



బోధన్ బీజేపీ పట్టణ శాఖ ఆధ్వర్యంలో బీహార్ ఎలక్షన్లో 244 సీట్లకు గాను 200 సీట్ల పైచిలుకు మెజార్టీ ప్రదర్శిస్తూ భారీ మెజార్టీతో గెలుపొందిన బిజెపి ఎన్డీఏ కూటమి గెలుపు సందర్భంగా బోధన్ పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తాలో బిజెపి బోధన్ పట్టణ అధ్యక్షులు పసుపులేటి గోపి కిషన్ ఆధ్వర్యంలో టపాసులు కాల్చి మిఠాయిలు పంచిపెట్టి సంబరాలు చేసుకున్నారు. నేడు దేశ ప్రజలు దేశ ప్రధాని అయిన నరేంద్ర మోడీ అభివృద్ధి సంక్షేమ, దేశ భద్రత కోసం నిరంతరం శ్రమిస్తున్న తీరును ప్రజలు గమనించి ఓటు రూపంలో నరేంద్ర మోడీకి మద్దతు తెలుపుతూ నేడు బిఆర్ ప్రజలు ఇచ్చినటువంటి తీర్పును కొనియాడుతూ కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో పట్టణ ప్రధాన కార్యదర్శి పవన్ కుమార్, కోశాధికారి పప్పుల వేణు, కార్యదర్శి సప్పిల్, బీజేవైఎం పట్టణ అధ్యక్షులు ఎనుగంటి గౌతమ్ గౌడ్, అనిల్, ఫణి, ప్రీతం గౌడ్, బిల్లా విజయ్, సాగర్, శ్రీకాంత్, రాజు, పడాల శ్రీనివాస్, కుమారు ,లోకేష్, ధర్మేందర్ సింగ్, పంజాబ్ సింగ్, పవన్ కళ్యాణ్, భాస్కర్, నవీన్, శంకర్, తదితరులు పాల్గొన్నారు

## ఘనంగా మాజీ ప్రధాని జన్మదిన వేడుకలు

**సూర్య- బిక్కనూర్**



దేశ మాజీ ప్రధాని స్వర్గీయ జవహర్ లాల్ నెహ్రూ జయంతి సందర్భంగా శుక్రవారం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు భీమ్ రెడ్డి ఆధ్వర్యంలో ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మద్ది చంద్రకాంత్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ దేశ ప్రధానిగా కాకుండా స్వతంత్ర సమరయోధునిగా నెహ్రూ దేశానికి ఎన్నో సేవలు చేశాడని, ప్రతి ఒక్కరూ ఆయన ఆశయ సాధనకు కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కిసాన్ సెల్ అధ్యక్షుడు కుంట లింగారెడ్డి, ఆలయ పునర్నిర్మాణ కమిటీ చైర్మన్ తాటిపాముల లింబాద్రి, మాజీ సర్పంచ్ నరసింహారెడ్డి, పార్టీ నాయకులు నీల ఆంజనేయులు, మద్దూరి రవి, కర్నాల శ్రీనివాస్, సిద్ధి రాములు, కిరణ్ నాయకులు ఉన్నారు.

## బాల్కొండ లో కాంగ్రెస్ శ్రేణుల సంబరాలు

**సూర్య బాల్కొండ**



బాల్కొండ మండల కేంద్రంలో జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలు అత్యధిక మెజార్టీతో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్ గెలవడంతో కాంగ్రెస్ బాల్కొండ మండల అధ్యక్షుడు గున్నాల వెంకటేష్ గౌడ్ ఆధ్వర్యంలో బాల్కొండ మండల కేంద్రంలో స్వీట్లు పంచుకొని టపాకాయలు పేల్చడం జరిగింది, ఈ కార్యక్రమంలో బాల్కొండ పట్టణ అధ్యక్షులు సంజీవ్ గౌడ్ మైనార్టీ అధ్యక్షులు జావిద్ యూత్ ఉపాధ్యక్షులు విక్కీ,యూనస్,కుందారం శీను,ఆరేపల్లి గంగాధర్,షేరు,పద్మారావు,దయాకర్,మజార్, రియాజ్, డి సాయన్న,సల్లావుద్దీన్,చిట్టాపూర్ ప్రవీణ్, గంగ మల్లు, పుల్లాయి నవీన్, మండల కేంద్రంలో అన్ని గ్రామాల గ్రామ అధ్యక్షులు కార్యకర్తలు సీనియర్ నాయకులు పాల్గొన్నారు.

## ఘనంగా బాలల దినోత్సవం

**- పండ్లు పంపిణీ చేసిన కాంగ్రెస్ నాయకులు**

**సూర్య- నవీపేట్**



భారతదేశ తొలి ప్రధాని దివంగత జవహార్ లాల్ నెహ్రూ జయంతి సందర్భంగా శుక్రవారం మండలంలోని స్టేషన్ ఏరియా పంచాయతీ పరిధిలో గల ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో బాలల దినోత్సవాన్ని కాంగ్రెస్ పార్టీ నాయకులు ఘనంగా నిర్వహించి జవహర్ లాల్ నెహ్రూ జయంతిని పురస్కరించుకొని నివాళులర్పించారు. అనంతరం కాంగ్రెస్ మండల నాయకులు విద్యార్థులకు నోట్ బుక్కులు, పెన్నులు, పండ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ. భారత్ తొలి ప్రధాని జవహర్ లాల్ నెహ్రూ జన్మదినాన్ని పురస్కరించుకొని ప్రతి సంవత్సరం నవంబర్ 14న బాలల దినోత్సవాన్ని జరుపుకుంటామని గుర్తు చేశారు. సమాజంలో గల చెడుకు విద్యార్థులు దూరంగా ఉండాలని, నేటి బాలలే రేపటి పౌరులు అంటూ విద్యార్థులకు అర్థమయ్యేలా వివరించారు. విద్యార్థులు మొబైల్ ఫోన్స్ కు ఆకర్షితులై చెడు మార్గాల వైపు పయనిం చకుండా తల్లిదండ్రుల పర్యవేక్షణ ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మైనార్టీ మండల అధ్యక్షులు షేక్ మూస, మండల యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు భీమర్తి మోహన్, నవీన్ రాజ్, జబీర్, లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ శ్రేణుల సంబరాలు

## - జూబ్లీహిల్స్ గెలుపుతో కాంగ్రెస్ కు కొత్త ఊపు

**సూర్య నాగిరెడ్డిపేట్**

హైదరాబాద్ లోని జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి నవీన్ యాదవ్ భారీ మెజారిటీతో గెలుపొందడంతో నాగిరెడ్డిపేట్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు శ్రీధర్ గౌడ్, ఆధ్వర్యంలో శుక్రవారం సంబరాలు జరుపుకున్నారు. మండల కేంద్రంలోని బస్టాండ్ సమీపంలో హైదరాబాద్ - బోధన్ ప్రధాన రహదారిపై బాణాసంచా కాల్చి స్వీట్లు పంచిపెట్టారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు శ్రీధర్ గౌడ్, మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో తెలంగాణ అన్ని రంగాల్లో అభివృద్ధి



చెందుతుందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు కాంగ్రెస్ పార్టీని జూబ్లీహిల్స్ లో భారీ మెజారిటీతో గెలిపించాయని పేర్కొన్నారు.రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులు, భారీ మెజార్టీతో గెలుపొందడానికి జూబ్లీహిల్స్ ఎన్నిక శుభసూచకమని తెలిపారు, కాంగ్రెస్ ప్రభుత్వం తోనే తెలంగాణ మరింత అభివృద్ధి జరుగుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు లక్ష్మణ్ ఠాగూర్, మండల మైనార్టీ అధ్యక్షులు ఇమామ్, ప్రధాన కార్యదర్శి దివిటీ కిష్టయ్య, మండల యూత్ అధ్యక్షులు శ్రీరామ్ గౌడ్, నాయకులు, శ్రీనివాస్ రెడ్డి, గులాం హుస్సేన్, సురేందర్ గౌడ్, జీవరత్నం, పర్వత్ రావు, నరసింహారెడ్డి, ఫారూక్,మోహన్ రావు, కిష్టాపర్, సంగయ్య, కలీం, వివిధ గ్రామాలకు చెందిన కాంగ్రెస్ గ్రామ అధ్యక్షులు,నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# కిడ్స్ విత్ కాకి - ఎల్లారెడ్డి విద్యార్థుల కు పోలీసుల అవగాహన కార్యక్రమం

## -ఎస్సై బొజ్జ మహేష్

**ఎల్లారెడ్డి**

కిడ్స్ విత్ కాకి కార్యక్రమంలో భాగంగా కామారెడ్డి జిల్లా ఎస్పీ రాజేష్ చంద్ర మార్గదర్శకత్వంలో పలు పాఠశాలల విద్యార్థులకు పోలీసులు రోజు వారీగా నిర్వహించే ముఖ్య విధులపై అవగాహన కల్పించడం జరిగింది. డ్రంక్ అండ్ డ్రైవ్ విధులు, 100 డయల్ స్పందన, వివిధ రకాల కేసుల పరిశీలన వంటి అంశాలను ఎస్పీ గారు విద్యార్థులకు వివరించారు. ఎల్లారెడ్డి పట్టణంలోని జీవధాన్ హైస్కూల్‌కు చెందిన పదిమంది విద్యార్థులను ఎల్లారెడ్డి ఎస్సై బొజ్జ




మహేష్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమానికి తీసుకువెళ్లి పాల్గొనపరిచారు.బాలల దినోత్సవం సందర్భంగా ఎస్పీ రాజేష్ చంద్ర మాట్లాడుతూ పిల్లలు దేశ భవితవ్య నిర్మాణంలో కీలక పాత్ర పోషిస్తారని, వారి భద్రత భవిష్యత్తు కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని సూచించారు. తదనంతరం ఎస్పీ ఆదేశాల మేరకు ఎల్లారెడ్డి పోలీస్ స్టేషన్‌లో ఎస్సై మహేష్ విద్యార్థులకు ఫిర్యాదుల స్వీకరణ, 100 డయల్ కాల్ రిసీవ్ విధానం, పోలీసులు సంఘటనలపై ఎలా స్పందిస్తారన్న విషయాలను చూపించి అవగాహన కల్పించారు. డ్రంక్ అండ్ డ్రైవ్ చెక్ ఎలా జరుగుతుందో ప్రత్యక్షంగా విద్యార్థులకు ప్రదర్శించారు. పోలీసుల విధుల పట్ల విద్యార్థులు హర్షం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో ఎస్సై-2 సుబ్రమణ్యం చారి, పోలీసు సిబ్బంది మరియు జీవధాన్ పాఠశాల విద్యార్థులు పాల్గొన్నారు.

# పాఠశాల అభివృద్ధికి తల్లిదండ్రులు సహకరించాలి

## - ప్రిన్సిపాల్ కార్తీక సంధ్య

**సూర్య నిజాంసాగర్**



పాఠశాల అభివృద్ధికి తల్లిదండ్రులు సహకరించాలని అచ్చంపేట్ మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ కార్తీక సంధ్య అన్నారు.శుక్రవారం అచ్చంపేట్ మోడల్ స్కూల్లో విద్యార్థుల తల్లిదండ్రులతో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఆమె మాట్లాడుతూ తల్లిదండ్రులు విద్యార్థులు ఇంటికి వచ్చిన తర్వాత పాఠశాలలో విద్యార్థులకు ఇచ్చే హోంవర్కులు పూర్తి చేసేలా చూడాలని సూచించారు. విద్యార్థులు ప్రతి రోజు పాఠశాలకు వచ్చేలా చూడాలని సూచించారు. పాఠశాలలో ప్రైవేటుకు దీటుగా విద్యాబోధన జరుగుతుందని అన్నారు. గత సంవత్సరం పదవ తరగతి, ఇంటర్మీడియట్ ఫలితాల్లో మంచి ఫలితాలు సాధించాము అన్నారు. విద్యార్థులకు ప్రణాళికాబద్ధంగా పాఠాలు బోధిస్తూ మంచి ఫలితాలు సాధించేందుకు కృషి చేస్తున్నాము అన్నారు. సమావేశంలో పాల్గొన్న విద్యార్థుల తల్లిదండ్రులు పాఠశాల అభివృద్ధి కోసం పలు సలహాలు సూచనలు చేశారు. మోడల్ స్కూల్లో బాలల దినోత్సవాన్ని ఘనంగా జరుపుకున్నారు. విద్యార్థులే ఉపాధ్యాయులై తరగతి గదుల్లో తోటి విద్యార్థులకు పాఠాలు బోధించారు. ఈ సమావేశంలో పాఠశాల ఉపాధ్యాయ బృందం, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## సొసైటీ వారోత్సవాలు ప్రారంభం

**సూర్య- బిక్కనూర్**

అంతర్జాతీయ 72వ సహకార వారోత్స వాలను పురస్కరించుకొని మండలంలోని అంతంపల్లి సింగి ల్ విండో సొసైటీ కార్యాలయ ఆవరణలో శుక్రవారం సొసైటీ చైర్మన్ వలకొండ వెంకట్ రెడ్డి సహకార జెండాను ఎగరవేశారు.

# సైన్య సేన ఆధ్వర్యంలో భిక్షాటన చేసే వారికి జీవనోపాధి

## - ఎర్రోళ్ల నరేష్

**సూర్య కామారెడ్డి టౌన్**



సామాజిక సేవా దృక్పథంతో సైన్య సేన ఆధ్వర్యంలో ఎవరైతే రోడ్లమీద బిక్షటన చేస్తున్నారు వారిని కొందరిని మోటివేట్ చేసి వారికి ఒక చిన్న వ్యాపారాన్ని పెట్టడం జరుగుతుంది ఈ యొక్క కార్యక్రమం 18 తారీకు రోజున ఒక 15 మందికి కొందరికి కూరగాయల వ్యాపారం మరికొందరికి వారికి నచ్చిన వ్యాపారం చేసుకుంటూ బతకాలని వారి మోటివేట్ చేసి ఈ యొక్క కార్యక్రమాన్ని శ్రీకారం చుట్టడం జరిగింది. ఎవరు కూడా బిక్షటన చేయకూడదని ఉద్దేశంతో ఎందుకంటే టెంపుల్స్ వద్ద రోడ్లమీద ఎక్కడపడితే అక్కడ వారి ఇలా బిక్షం చేయడం వల్ల వారికి కారణం తెలుసుకొని మరి నాకు తోచిన సహాయం నేను చేస్తాను మీ బిక్షడను మానేస్తారని అడగడం జరిగింది వర్మకు చిన్న వ్యాపారం ఏదైనా పెట్టిస్తే మేము మా కాల మీద నీళ్లు నిలబడతామని చెప్పారు నేను కలిగిస్తానని చెప్పి ఈ యొక్క కార్యక్రమాన్ని మొదలు పెట్టడం జరుగు తుందని ఈ కార్యక్రమాన్ని మీ అందరి సహాయ సహకారాలతో విజయ వంతం చేస్తానని ఎర్రలో నరేష్ ఈ సందర్భంగా తెలియజేశారు.

## ఉపాధ్యాయులైన విద్యార్థులు

**సూర్య- నవీపేట్**



మండలంలో గల నాగేపూర్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో శుక్రవారం ఘనంగా బాలల దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులే ఉపాధ్యాయులుగా వ్యవహరించి తరగతి గదులలో తోటి విద్యార్థులకు విద్యా బోధన చేసి ఉపాధ్యాయులను ఆకట్టుకున్నారు. పాఠశాలలో బాలల దినోత్సవాన్ని చేపట్టగా ఉపాధ్యాయులు విద్యార్థులకు అభినందనలు తెలిపారు. అనంతరం భారతదేశ తొలి ప్రధాని దివంగత జవహర్ లాల్ నెహ్రూ జయంతిని పురస్కరించుకొని ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ప్రధానోపాధ్యాయులు ఇందిరా మాట్లాడుతూ. విద్యార్థుల్లో దాగి ఉన్న సృజనాత్మకత, ప్రతిభను వెలికి తీసేందుకు ఇలాంటివి కార్యక్రమాలు ఉపకరిస్తాయని అన్నారు. ప్రతి విద్యార్థి తనలో ఉన్న సామర్థ్యాన్ని గుర్తించి ముందుకు సాగాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# జవహర్ లాల్ నెహ్రూ గారి జయంతి

## - నివాళుర్పించిన మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ గడ్డం ఇందుప్రియ

**సూర్య కామారెడ్డి టౌన్**



కామారెడ్డి పట్టణంలో శుక్రవారం రోజున కామారెడ్డి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఆఫీసులో స్వతంత్ర సమరయోధుడు మన భారత తొలి ప్రధానమంత్రి జోహార్ లాల్ నెహ్రూ గారి జయంతి సందర్భంగా ఘన నివాళుర్పించిన తాజా మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ గడ్డం ఇందుప్రియ చంద్రశేఖర్ రెడ్డి ,ఈ కార్యక్రమంలో తాజా మాజీ మున్సిపల్ కౌన్సిలర్లు, ఉర్దొండ వనిత రవి, జూలూరు సుధాకర్, తాటి ప్రసాద్, చాట్ల వంశీ, పిడుగు సాయిబాబా, మామిళ్ళ రమేష్, గడ్డమీది మహేష్, సుగుణ, రంగా రమేష్, నరసొల్ల మహేష్, కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు యూత్ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# మద్యం సేవించి వాహనం నడిపిన ఇద్దరు వ్యక్తులకు 10 వేలు జరిమానా

**సూర్య బాల్కొండ**

మోటర్ వెహికల్ అమెండ్మెంట్ యాక్ట్ 2019 అమలులోకి వచ్చిన తర్వాత బాల్కొండ మద్యం సేవించిన ఇద్దరికీ నూతన చట్టాల ప్రకారం 10,వేలు రూపాయల జరిమానా విధించాడం జరిగిందని బాల్కొండ ఎస్ ఐ శైలెందర్ తెలిపారు, శుక్రవారం డ్రాంక్ అండ్ డ్రైవ్ నిర్వహించగా పెంటు నరసయ్య, దినేష్ అనే వ్యక్తులు మద్యం సేవించి పట్టుబడడంతో వారిని సెకండ్ మెజిస్ట్రేట్ ముందు హాజరు పరచగా లకు 10,వేలు చొప్పున సెకండ్ క్లాస్ మెజిస్ట్రేట్ గట్టు గంగాధర్ ఫైన్ విధించడం జరిగింది.ఎవరైనా మద్యం సేవించి వాహనం నడిపించినచో కఠిన చర్యలు తీసుకోబడును మద్యం సేవించి వాహనం నడపరాదు అని హెచ్చరించారు.

# నేడే బీసీ ఆక్రోష మహాసభ

**సూర్య కామారెడ్డి టౌన్**

కామారెడ్డి వేదికగా బీసీలకు 42 శాతం చట్టసభల్లో రిజర్వేషన్లు కల్పిస్తామని బిల్లు పెట్టి సవరణ చేసి బీసీలకు 42 శాతం రిజర్వేషన్ తోని ఎన్నికలు నిర్వహిస్తామని గతంలో కాంగ్రెస్ పార్టీ కామారెడ్డి వేదికగా హామీ ఇచ్చిన విషయము అందరికి తెలిసిందే , అదే విధంగా గత కొన్ని రోజులుగా బీసీల 42 శాతం పై జరుగుతున్న తర్జనభర్జనలో భాగంగా కామారెడ్డి వేదికగా ఇచ్చిన హామీని నిలబెట్టుకోవాలని చట్టసభల్లో మాకు “ మేమెంతో మాకు అంత “ అనే నినాదంతోని బీసీలు జేఏసీ ఆధ్వర్యంలో ఏకమై కామారెడ్డిలో నేడు బీసీ అక్రోష మహాసభను నిర్వహిస్తున్నామని జేఏసీ నాయకులు తెలియజేశారు.దీనిని అందరూ ఏకమై అధిక సంఖ్యలో పాల్గొని బ్రహ్మాండంగా బీసీ అక్రోశ మహాసభను విజయవంతం చేయాలని బీసీ జేఏసీ నాయకులు తెలియజేశారు.

# పీఏసీఎస్ లో ఘనంగా సహకార వారోత్సవాలు

**సూర్య నాగిరెడ్డిపేట్**



అఖిల భారత సహకార వారోత్సవాలను పురస్కరించుకుని మండలంలోని తాండూర్ కిచన్నపేట్, మాల్ తుమ్మెద, ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల్లో 72వ సహకార వారోత్సవాలను తాండూరు సొసైటీ చైర్మన్ అకిడి గంగారెడ్డి, మాల్ తుమ్మెద సొసైటీ చైర్మన్ దుందిగళ్ల నర్సింలు, లు శుక్రవారం కార్యాలయం ఆవరణలో జెండాలను ఆవిష్కరించి, ఘనంగా వారోత్సవాలను నిర్వహించారు. సొసైటీ ఆధ్వర్యంలో రైతులకు రుణాలు, కొనుగోలు కేంద్రాల ద్వారా ధాన్యం సేకరణ, యూరియా కొరత లేకుండా సేవలందించడం జరుగుతుందని చైర్మన్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సంఘం సభ్యులు, తాండూరు సొసైటీ సీఈవో మురళి, మాల్ తుమ్మెద సొసైటీ సీఈవో సందీప్, సిబ్బంది, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ సంబరాలు

**సూర్య బాన్సువాడ**

జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి నవీన్ యాదవ్ ఘన విజయం సాధించిన సందర్భంగా వర్ని మండల కేంద్రంలో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు ఆనందోత్సవాలు నిర్వహించారు.మండల కేంద్రం లోని ప్రధాన చౌరస్తాలో బాణా సంచా పేల్చి, పరస్పరం స్వీట్లు పంచుకుంటూ విజయోత్సవాన్ని నిర్వహిం చారు. భారీగా బైక్ ర్యాలీ నిర్వహిస్తూ విజయభేరీ మోగించారు. ఈ సందర్భంగా మార్కెట్ కమిటీ చైర్మన్ సురేష్ బాబా, పీసీసీ డెలిగేట్ డాక్టర్



కూనీపూర్ రాజారెడ్డి మాట్లాడుతూ, ఉప ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీకి ప్రజలు తగినగుణపాఠం చెప్పారు. అభివృద్ధికి ఓటు వేసిన ప్రజలకు ధన్యవాదాలు. ఈ విజయానికి కృషి చేసిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి, పీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ కు ప్రత్యేక ధన్య వాదాలు అనిపేర్కొన్నారు.కార్యక్రమంలో నేమాని వీర్రాజు, సొసైటీ చైర్మన్ సాయిబాబా, మహమ్మద్ భారీ, గంగా ప్రసాద్, కళాలగిరి, వెలగపూడి గోపాల్, అజయ్, కిషన్, నరేడ్ల సాయిలు, కొత్తల్ల రాములు, అహ్మద్, చంద దత్తు, బాలాగౌడ్, రమేష్ గౌడ్, గజ్జల సాయులు, మారుతి, భీమాశంకర్, సత్తర్, పెద్ద సాయులు, గఫర్, యునుస్, మొగులయ్య, చందు, కాశీ, కన్నెరామ్, సాధిక్ తదితరులు పాల్గొన్నారు.

## క్రిసెంట్ స్కూల్లో ఘనంగా చిల్డ్రన్స్ డే వేడుకలు

**సూర్య కాల్వ శ్రీరాంపూర్**



భారతదేశ తొలి ప్రధాని పండిత్ జవహర్లాల్ నెహ్రూ జన్మదిన సందర్భంగా చిల్డ్రన్స్ డే వేడుకలలో భాగంగా రోల్ మోడల్ డే వేడుకలు కాల్వ శ్రీరాంపూర్ లోని క్రి సెంట్ ఉన్నత పాఠశాలలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా క్రిసెంట్ పాఠశాలల చైర్మన్ సయ్యద్ వజహతుల్లా ఆయాజ్ సీఈవో సయ్యద్ తహ బిలాల్ ఎండి జమీరుద్దీన్ ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు.తదనంతరం చిన్నారులు ప్రముఖ వ్యక్తుల యొక్క వేషధారణలో ప్రదర్శించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి విద్యార్థి తమ జీవితంలో కష్టపడి ఇలాంటి ప్రముఖమైన వ్యక్తుల జీవితాలను ఆదర్శంగా తీసుకొని వారిలాగా మీరు కూడా ఉన్నతమైన స్థానాన్ని అధిరోహించి సమాజానికి నీతి న్యాయంతో సేవలు అందించాలని విద్యార్థులకు బోధించారు. అలాగే జవహర్లాల్ నెహ్రూ భారతదేశానికి చేసిన సేవలు వెలకట్టలేనివని ఆయనను ఆదర్శంగా తీసుకొని మీరు ఉన్నతమైన స్థానంలో ఉండాలని విద్యార్థులకు సూచించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు సాంస్కృతిక కార్యక్రమాలు, నాటికలు, నృత్యాలు చేసి అందర్నీ ఆకట్టుకున్నారు. వీటితోపాటు ఆట పాటలలో ప్రతిభను ప్రదర్శించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ ఎండి జాఫర్,ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఘనంగా నెహ్రూ జయంతి వేడుకలు

**సూర్య - సుల్తానాబాద్**



స్వతంత్ర పోరాట యోధుడు, భారత దేశ తొలి ప్రదాని పండిత్. జవహర్ లాల్ నెహ్రూ జయంతి సందర్భంగా సుల్తానాబాద్ పట్టణ కేంద్రంలోని నెహ్రూ విగ్రహానికి ఎమ్మెల్యే విజయ రమణారావు పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ తొలి ప్రధాని గా భారత దేశ అభ్యున్నతి కోసం కృషి చేసిన గొప్ప నాయకుడు నెహ్రూ అని ఆయన సేవలను కొనియాడారు. పిల్లలంటే నెహ్రూ కు ఇష్టమని, నెహ్రూ జయంతి రోజున బాలల దినోత్సవం జరుపుకుంటామని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్ అంతటి అన్నయ్య గౌడ్, మార్కెట్ చైర్మన్ మినుపాల ప్రకాష్ రావు, సింగిల్ విండో చైర్మన్ శ్రీగిరి శ్రీనివాస్ కాంగ్రెస్ నాయకులు అబ్బయ్య గౌడ్, చిలుక సతీష్, పన్నాల రాములు, సాయిరి మహేందర్, దన్నాయక్ దామోదర్ రావు, కందుకూరి ప్రకాష్ రావు, గాజుల రాజమల్లు, అమిరిశెట్టి తిరుపతి, గాదాసు రవి పాల్గొన్నారు.

## విద్యార్థులకు టి షర్ట్స్ అందజేత

**సూర్య కాల్వ శ్రీరాంపూర్**



కాల్వ శ్రీరాంపూర్ మండలం మిర్జంపేట్ జెడ్ పి హెచ్ ఎస్ విద్యార్థులకు అదే గ్రామానికి చెందిన పచ్చిక కేశవరెడ్డి సుమారు రూ 25 వేల రూపాయల విలువచేసే టి షర్ట్స్ లను స్థానిక నాయకులు మాజీ ఎంపీటీసీ పోశాల సదానందం చేతుల మీదుగా అందజేశారు. ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు సహాయ సహకారాలు అందించాలని పచ్చిక కేశవరెడ్డికి పుల్లూరి సాగర్ కోరగా 36 మంది విద్యార్థులకు టీ షర్ట్స్ అందించడం పట్ల పలువురు కేశవరెడ్డిని అభినందించారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ పోషాల సదానందం గౌడ్, పుల్లూరి సాగర్, ప్రధానోపాధ్యాయు రాలు మాధవి, ఉపాధ్యాయులు లక్ష్మీపతి, రవి, వెంకటేష్, కేక్కర్లా తిరుపతి, పుల్లూరి కుమార్, కోడిదల రాజు, మంద రవి, కునూరి బబ్బులు, మంద సతీష్, కునూరి ప్రదీఫ్ తదితరులు పాల్గొన్నారు.

## ఉచిత నేత్ర వైద్య శిబిరం

**సూర్య కాల్వ శ్రీరాంపూర్**



కాల్వ శ్రీరాంపూర్ మండలం పెగడ పల్లి గ్రామ పంచాయతీ ఆవరణలో రేకుర్తి ఐ హాస్పిటల్ సౌజన్యంతో మానే ర్ లైన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఉచిత నేత్ర వైద్య శిబిరం ఏర్పాటు చేశారు.ఈ వైద్య శిబిరంలో 85 మందికి కంటి పరీక్షలు చేయగా అందులో 40 మంది కి ఆపరేషన్ అవసరం ఉన్నట్టు టెక్నీషియన్ గుర్తించారు. వారిలో నుండి 10 మందిని రేకుర్తి ఆస్పత్రికి తరలించారు. ఈ కార్యక్రమంలో గవర్నర్ లయన్ సింహరాజు కోదండ రాములు లయన్ రమేష్ లయన్ ఆర్ సి జగదీశ్వర చారి మానేర్ లైన్స్ క్లబ్ ప్రెసిడెంట్ శంకర్ గౌడ్ లయన్ బొద్దు ల సత్యం ఆరెల్లి రమేష్ సుంకం మల్లారెడ్డి నక్కల కొమురయ్య నాగుల నారాయణ గ్రామ పంచాయతీ కార్యదర్శి శంకర్ గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## జూబ్లీ హిల్స్ గెలుపుతో కాంగ్రెస్ శ్రేణుల సంబరాలు

**సూర్య సుల్తానాబాద్**



జూబ్లీ హిల్స్ ఉప ఎన్నికలో కాంగ్రెస్ అభ్యర్థి నవీన్ యాదవ్ బంపర్ మెజార్టీతో గెలవడం పట్ల సుల్తానాబాద్ పట్టణంలో కాంగ్రెస్ శ్రేణులు సంబరాలు జరుపుకున్నా రు. టపాసులు కాల్చి మిఠాయిలు పంచుకున్నారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ ఈ విజయంతో కాంగ్రెస్ పార్టీలో జోష్ పెరిగిందని, రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ విజయం సాధిస్తుందని ధీమా వ్యక్తం చేశారు. సీఎం రేవంత్ రెడ్డి ప్రజా పాలనకు స్వీకరించిన జూబ్లీ హిల్స్ ఓటర్లు కాంగ్రెస్ పార్టీకి పట్టం కట్టారని అన్నారు. ఎమ్మెల్యే విజయ రమణారావు ఆధ్వర్యంలో స్థానిక నాయకులు హైదరాబాద్ లో ప్రచారంలో నిర్వహిం చారని అన్నారు. ఈ సంబరాల్లో జిల్లా గంధాలయ సంస్థ చైర్మన్ అంతటి అన్నయ్య గౌడ్, మార్కెట్ కమిటీ ఛైర్మన్ మినుపాల ప్రకాశ్ రావు, సింగిల్నా విండో చైర్మన్ శ్రీగిరి శ్రీనివాస్, నాయకులు వేగోలం అబ్బయ్య గౌడ్, చిలుక సతీష్, దన్నాయక్ దామోదర్ రావు, గాజుల రాజమల్లు, సాయిరి మహేందర్, పన్నాల రాములు, అమిరిశెట్టి రాజలింగం, పడాల అజయ్ గౌడ్, అమీనొద్దీన్, గుర్రం రాజయ్య, మూల సత్యం గౌడ్ తో పాటు పెద్ద సంఖ్యలో కాంగ్రెస్ శ్రేణులు పాల్గొన్నారు

## మద్యం సేవించి పట్టుబడిన వారికి భారీ జరిమానా

**సూర్య- నవీపేట్**

పోలీస్ స్టేషన్ పరిధిలో మద్యం సేవించి వాహనాలు నడుపుతూ డ్రంక్ అండ్ డ్రైవ్ లో పట్టుబడిన నలుగురిలో ఇద్దరికీ 7 రోజులు జైలు శిక్ష మరో ఇద్దరికి భారీ జరిమానా విధించినట్లు ఎస్సై తిరుపతి తెలిపారు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం మద్యం సేవించి వాహనాలు నడుపుతూ పట్టుబ డిన తడగాంకు చెందిన నీరడి సాయన్న, రెంజల్ మండలం నీల గ్రామాని కి చెందిన పుల్లె సాయిలు, రెంజల్ మండలం వీరన్నగుట్ట గ్రామానికి చెందిన జాదవ్ గణేష్, నిర్మల్ జిల్లా బైంసా కు చెందిన రషీద్ అహ్మద్ లను శుక్రవారం కోర్టులో హాజరుపరచగా స్పెషల్ జ్యుడీషియల్ సెకండ్ క్లాస్ మెజిస్ట్రేట్ నూర్జహాన్ బేగం నీరడు సాయన్న, పుల్లెల సాయిలు కు ఏడు రోజుల చొప్పున జైలు శిక్ష విధించగా జాదవ్ గణేష్ కు రూ. 10 వేలు, రషీద్ అహ్మద్ కు రూ. 12 వేల చొప్పున భారీ జరిమానా విధించి నట్లు ఎస్సై తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. నూతన మోటార్ వెహికల్ చట్టం ప్రకారం మొదటిసారి డ్రంక్ అండ్ డ్రైవ్ లో పట్టుబడితే రూ. 10 వేల జరిమాలతో పాటు ఆరు నెలల వరకు జైలు శిక్ష విధించబ డుతుందని రెండోసారి పట్టుబడితే రూ. 15 వేల జరిమానా లేదా ఆరు నెలల జైలు లేదంటే రెండింటిని విధించే అవకాశం ఉంటుందని తెలిపారు.

## ఘనంగా బాలల దినోత్సవ వేడుకలు

**సూర్య- సుల్తానాబాద్**



బాలల దినోత్సవాన్ని పురస్కరించుకొని పట్టణంలోని ఇండియన్ పబ్లిక్ పాఠశాలలో మూడు రోజులపాటు సాంస్కృతిక, కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా విద్యార్థులు పాటలు, నృత్యాలు, నాటికలు, క్విజ్, డ్రాయింగ్ పోటీలు వంటి విభిన్న కార్యక్రమాల్లో ఉత్సాహంగా పాల్గొన్నారు. పాఠశాల ఆవరణ లో ఆనందోత్సాహాలతో. ఉపాధ్యాయులు విద్యార్థులతో కలిసి ఆటపాటలతో సరదాగా గడిపారు. ఈ సందర్భంగా పాఠశాల చైర్మన్ మాటేటి సంజీవ్ కుమార్ ప్రిన్సిపల్ కృష్ణప్రియ బాలల దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేస్తూ పిల్లలు దేశ భవిష్యత్తు. వారిలోని ప్రతిభను వెలికితీయడం, సృజనాత్మకతను పెంపొందించడం మన అందరి బాధ్యత అని అన్నారు. అనంతరం విజేతలకు బహుమతులు అందజేసి సత్కరించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయుని ఉపాధ్యాయు లు,విద్యార్థిని విద్యార్థులు,తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## బాలల దినోత్సవ వేడుకలు అంగరంగ వైభవంగా

**సూర్య యైటింక్లయిన్ కాలనీ**



శ్రీవాణి ఉన్నత పాఠశాలలో శుక్రవారం రోజున బాలల దినోత్సవాన్ని అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ గూళ్ళ లక్ష్మణ్ కుమార్, ప్రిన్సిపాల్ గూళ్ళు మానస బాలల దినోత్సవ ప్రాముఖ్యత, భారత తొలి ప్రధాని జవహర్‌లాల్ నెహ్రూ సేవల గురించి ప్రసంగించారు.ఈ వేడుకల్లో భాగంగా నిర్వహించిన ఫ్యాన్సీ డ్రెస్ కాంపిటీషన్‌లో చిన్నారులు శ్రీ మహా విష్ణువు, సరస్వతి దేవి, స్పైడర్‌మ్యాన్, సోలార్ సిస్టమ్, పండ్లు, కూరగాయలు, చేప, డ్రాగన్, పోలీసు, డాక్టర్ తదితర పాత్రధారణలతో అందర్నీ ఆకట్టుకున్నారు. అనంతరం కొందరు విద్యార్థులు తమ ప్రతిభా ప్రదర్శనలతో ప్రేక్షకులను అలరించారు.బాలల దినోత్సవాన్ని పురస్కరించుకుని పాఠశాలలో ముందుగా హ్యాండ్రైటింగ్ , డ్రాయింగ్ , స్టోరీ టెల్లింగ్ , షో& టెల్ , రైమ్స్ , మొత్తం 50 పోటీలు నిర్వహించారు. ఈ పోటీల్లో విజయం సాధించిన విద్యార్థులకు, అలాగే SA-I పరీక్షల్లో ప్రతిభ చూపిన వారికి ప్రశంసా పత్రాలు, పతకాలు అందజేశారు.ఈ కార్యక్రమంలో కరస్పాండెంట్, ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు, పోషకులు, విద్యార్థులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.